సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 68 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం | 28.06.2025

# దొంగ.. దొంగ

## జనగామ జిల్లాలో రెచ్చిపోతున్న దొంగలు

- భయభ్రాంతులకు గురవుతున్న జనం
- పోలీసులకు సవాలుగా మారుతున్న వరుస దొంగతనాలు



( మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి )

జనగామ జిల్లా కేంద్రంలో దొంగలు పెట్రేగిపోతున్నారు. తాళం వేసిన ఇల్లు, దుకాణం కనపడినా.. ఒంటరి మహిళా, వృద్ధులు తారాసడినా దొంగలు వారి చేతికి పని చెబుతున్నారు. గత నెల రోజులుగా జిల్లా కేంద్రంలో జరుతున్న వరుస దొంగతనాలు పోలీసులకు సవాలుగా మారాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

### మచ్చుకు కొన్ని..

జనగామ పట్టణంలోని గుండ్లగడ్డకు చెందిన ఓ వృద్ధురాలికి ఓ కొడుకు ఉన్నాడు. వృత్తి రిత్యా అతడు హైదరాబాద్‌లో ఉండడంలో వృద్ధురాలు ఒంటరి జీవితం గడుపుతోంది. ఇది గమనించిన దొంగలు ఆమెపై దాడి చేసి మెడాలో ఉన్న 5 తులాల బంగారు గొలుసు కాజేసినట్టు తెలిసింది. సదరు వృద్ధురాలు, కొడుకు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా.. కొందరు దానిని అడ్డుకున్నట్టు సమాచారం. ఫిర్యాదు చేస్తే నెలల తరబడి తిరగడం తప్ప న్యాయం జరుగదని తాము సార్‌తో మాట్లాడి మీ బంగారం ఇప్పిస్తామని చెప్పడంతో వారు కేసు పెట్టలేదు. పోలీసు సైతం అబ్బ మాకు ఓ బాధ తప్పిందని మిన్నకున్నట్టు తెలుస్తోంది.

### 13 తులలాకు.. 8.5 తులాలే..

జనగామ మండలం వెంకిర్యాల తూకుంబాయ్‌కు చెందిన వాకిటి రామకృష్ణారెడ్డి ఇంటిలో ఈ నెల 19న రాత్రి దొంగలు పడ్డారు. ఇంటికి వేసిన తాళం పగులగొట్టి లోపలికి వెళ్లి బీరువాను పగలగొట్టి అందులో ఉన్న 13 తులాల బంగారంతో పాటు నగదు ఎత్తుకెళ్లారు. ఈ మేరకు బాధితుడు పోలీసులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. ఈ కేసును 48 గంటల్లో ఛేదించినా.. 8.5 తులాల బంగారం, లక్ష రూపాయల నగదు మాత్రమే స్వాధీనం చేసుకున్నారు.

### దొంగతనం జరిగినా ఫిర్యాదు లేదు..

జనగామ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ - వరంగల్ హైవే పై ఉన్న ఓ వైన్స్ లో జరిగిన దొంగతనంపై ఇప్పటి వరకు పోలీసులకు ఫిర్యాదు అందలేదని తెలుస్తోంది. ఇటీవల పెంబర్తిలోని సాయి సంధ్య వైన్స్ లో గుర్తుతెలియని దొంగలు దోపిడికి పాల్పడ్డారు. రూ.20 వేల నగదుతో పాటు మద్యం బాటిళ్లు ఎత్తుకెళ్లారు. అయితే ఈ విషయం వైన్స్ యజమానులు తమ సీసీ ఫుటేజీలను మీడియాకు రిలీజ్ చేశారు. కానీ వారు ఇప్పటి వరకు పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం గమనార్హం. జరిగిన చిన్న దొంగ తనానికి ఫిర్యాదు ఎందుకని పోలీసులే వారిని వారించినట్టు ప్రచారం జరుగుతోంది.

### ధర్మకంచలో చోరీ..

తాజాగా శుక్రవారం మిట్ట మధ్యాహ్నం జనగామ పట్టణంలోని ధర్మకంచలో దొంగతనం జరిగింది. కాలనీకి చెందిన అంగన్‌వాడీ టీచర్ మేకల రేణుక ఎప్పటిలాగే డ్యూటీకి వెళ్లింది. మధ్యాహ్నం ఎవరూ లేని సమయంలో ఇంట్లోకి చొరబడిన దొంగలు 12 తులాల బంగారం, 60 తులాల వెండి, రూ.60 వేల నగదు ఎత్తుకెళ్లారు. సాయంత్రం 7 గంటలకు ఆమె ఇంటికి రాగా.. వేసిన తాళం లేకపోవడంతో దొంగతం విషయం గుర్తించి పోలీసులకుసమాచారం అందించింది. పోలీసులుఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. తన బిడ్డ పెళ్లి కోసం దాచిన సొమ్మును దొంగలు ఎత్తుకు



పోవడంతో బాధితురాలు లబోదిబోమంటోంది.

ఏదీ ఏమైనా జనగామ జిల్లా కేంద్రంలో జరుగుతున్న వరుస దొంగతనాలు స్థానికులను నిద్రపోకుండా చేస్తున్నాయి. పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి దొంగతనాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

### నిద్రపోతున్న నిఘానేత్రం

జనగామ జిల్లా కేంద్రంలో నిఘా నేత్రాలు నిద్రపోతున్నాయి. నేరాల నివారణకు పోలీసు శాఖ గత రెండేళ్ల కింద జిల్లాలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ చూపారు. అప్పట్లో వీటి కోసం జిల్లా కేంద్రంలోని పలు వ్యాపార, వాణిజ్య సంస్థల నుంచి లక్షల రూపాయల విరాళాలు వసూలు చేశారు. అయితే వాటిని నామమాత్రం ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. ప్రస్తుతం వాటి నిర్వాహణ గాలిలో దీపంలా మారింది. జిల్లా కేంద్రంలో అసలు సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయా అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఇవేకాక మండలలాతో పాటు గ్రామాణాల్లో సైతం సీసీ కెమారాలు ఏర్పాటు చేశారు. కానీ అవి ఏ ఊర్లో కూడా పనిచేయడం లేదు. అయితే ఈ విషయంపై సదరు శాఖను ప్రశ్నిస్తే కోతుల వల్ల అవి పాడైనాయని చెప్పడం గమనార్హం.




### 12 అయినా.. పత్తాలేని అధికారులు

- జనగామ మున్సిపాటీలో తీరిది

4



### పాలకుర్తిలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్

- ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే

2



### బాలికల సంరక్షణలో టీచర్ల పాత్ర కీలకం

- జనగామ డీఈవో భోజన్న

3



# బోగతకు ఆర్టీసీ టూర్ ప్యాకేజీ బస్సులు

**హన్మకొండ, మన చౌరాస్తా :** ఆర్టీసీ టూర్ ప్యాకేజీలో భాగంగా బోగత జలపాతానికి రెండు బస్సులు బయలుదేరాయి. శుక్రవారం ఉదయం 5 గంటలకు హనుమకొండ బస్టాండ్ లో డిప్యూటీ ఆర్ఎం(ఓ) కె. భానుకిరణ్ కొబ్బరికాయ కొట్టి యాత్ర బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరం సింగ్ తో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రత్యేక యాత్ర ప్రదేశాలను చూడాలనుకునే వారికి ఆర్టీసీ టూర్ ప్యాకేజీని ప్రకటించినట్లు తెలిపారు. నాగార్జునసాగర్, బోగత జలపాతం, శ్రీశైలం, పాండవుల గుట్టలు, కాళేశ్వరం దేవాలయం, కాళేశ్వరం ప్రాజెక్టు, వేములవాడ, కొండగట్టు, కానిపాకం, అరుణాచలం, జోగులాంబ ప్రదేశాలకు ఈ టూర్ ప్యాకేజీ ఉంటుందన్నారు. ఎక్స్ ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులను ఇవ్వడం జరుగుతుందని, ఈ ప్రాంతాలే కాకుండా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, విద్యాసంస్థలవారు విహారయాత్రలకు పోవాలనుకుంటే 30 మంది ఉంటే ఆ ప్రాంతాలకు బస్సులను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 8977781103, 9493882464, 9573090136 నంబర్లను సంప్రదించాలన్నారు.



# పాలకుర్తిలో ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్

- ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కలెక్టర్ రిజ్వాన్ బాషా

**పాలకుర్తి, మన చౌరాస్తా :** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను శుక్రవారం ప్రారంభించారు. అల్పాహారం చేసి స్థానికులతో ముచ్చటించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో, స్వయం ఉపాధిని పెంపొందించడంలో ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్‌లు కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. పట్టణ కేంద్రాల్లో సామాన్య ప్రజలకు చౌకగా, శుభ్రంగా, ఆరోగ్యవంతమైన భోజనం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఇది కేవలం క్యాంటీన్ మాత్రమే కాకుండా, మహిళల ఆర్థిక శక్తీకరణకు ఒక జీవాంతరమైన మద్దతు అని అన్నారు. గ్రామీణ స్థాయిలో మహిళల ఆత్మనిర్భరతకు ఇది ఒక మార్గదర్శక మోడల్‌గా నిలుస్తుందన్నారు. జిల్లాలో మరిన్ని ఇలాంటి శక్తి క్యాంటీన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చి రోగులకు బంధువులకు ఈ క్యాంటీన్ ఎంత ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థాయి అధికారులు, వలంటీర్లు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. అధికారులతో కలిసి క్యాంటీన్‌ను పరిశీలించిన అతిథులు అక్కడ అందుబాటులో ఉన్న భోజనాన్ని స్వయంగా ఆస్వాదించారు.









# సోమన్నకు ప్రత్యేక పూజలు

**పాలకుర్తి, మన చౌరాస్తా :** శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని శుక్రవారం హైదరాబాద్ ఓపెన్ టెన్త్ అండ్ ఇంటర్మీడియట్ జాయింట్ డైరెక్టర్ ఎం.సోమిరెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు.



# పట్టణంలో ఫ్రైడే.. డ్రైడే

**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ పట్టణ పరిధిలోని వివిధ వార్డులలో ఫ్రైడే ఫ్రైడే సదస్సులు ఏర్పాటు చేసి ఇంటి యజమానులకు తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసే విధానంపై అవగాహన కల్పించారు. అలాగే బతుకమ్మ కుంటలో ఉన్న చెట్లు, ముళ్లపొదలను తొలగించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గోపయ్య, పులి శేఖర్, వార్డు ఆఫీసర్లు, మెప్మా స్టాఫ్ వాణిశ్రీ, తిరుమల, షాహిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో డాక్టర్లు అందుబాటులో ఉంటూ పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని హాస్పిటల్‌ను కలెక్టర్ సందర్శించి పలు విభాగాలను పరిశీలించారు. ఇందులో భాగంగా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ పనితీరుకి సంబంధించిన డెమోను కలెక్టర్ చెక్ చేశారు. వచ్చే వారం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఫిజియోథెరపీ విభాగం సేవల గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. బ్లడ్ బ్యాంక్ నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని, అకస్మాత్తుగా రక్తం సరఫరా చేసేందుకు సరిపడా యూనిట్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వైద్యం కోసం వచ్చిన పలువురు పేషెంట్లతో కలెక్టర్ మాట్లాడారు. భోజన సదుపాయాలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ డాక్టర్లతో మాట్లాడుతూ వైద్యులు అందుబాటులో ఉండాలని అలాగే నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టర్ వెంట మెడికల్ కళాశాల పర్యవేక్షకులు



గోపాలరావు, ఆర్ఎంఓ లక్ష్మీనారాయణ, డాక్టర్లు అనురాధచ, శంకర్, పద్మ, ప్రభ, వైద్య సిబ్బంది ఉన్నారు.





# ముగిసిన మూడు రోజుల పరిశీలన

## కలెక్టర్‌ను కలిసిన కేంద్ర బృందం

**జనగామ, మన చౌరాస్తా :** జల శక్తి అభియాన్ కింద నేషనల్ వాటర్ అవార్డులో భాగంగా క్షేత్ర స్థాయి పరిశీలనకు వచ్చిన కేంద్ర బృందం పర్యటన శుక్రవారం ముగియడంతో బృంద సభ్యులు కలెక్టర్ రిజ్వాన్ బాషాతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూగర్భజల సంరక్షణ కోసం చేపట్టిన చర్యలు, గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ తీరు బాగుందన్నారు. బతుకమ్మ కుంట అభివృద్ధి కూడా భూగర్భ జలాల సంరక్షణకి చాలా ఉపయోగపడుతుందన్నారు. అనంతరం మన జిల్లా మన నీరులో భాగం గా తక్కువ ఖర్చుతో కలెక్టరేట్ లో నిర్మించిన ఇంకుడు గుంత ని కేంద్ర బృందం సభ్యులు పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీఆర్‌డీవో వసంత పాల్గొన్నారు.







# బాలికల సంరక్షణలో టీచర్ల పాత్ర కీలకం

- **జనగామ డీఈవో భోజన్న**

**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** దేశ భవిష్యత్తును నిర్ణయించే స్థాయికి ఆడపిల్లలు ఎదగాలని, అందుకోసం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బాలికల సంరక్షణలో టీచర్ల పాత్ర కీలకమేనని జనగామ డీఈవో భోజన్న తెలిపారు. శుక్రవారం లింగాలఘణపురం మండలం నెల్లుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాలోని కేజీబీవీ, మోడల్ స్కూల్, సాంఘిక సంక్షేమ పాఠశాల, అర్బన్ రెసిడెన్సియల్ పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాలల్లో చదువుతో పాటు మానవతా విలువలు కూడా నేర్పించాలని, మైనర్ పిల్లలకు వ్యక్తిగత శుభ్రత, శరీర పెరుగుదలలో మార్పులు, దాని పర్యావసనాల గురించి వివరించాలన్నారు. పేరెంట్ టీచర్స్ సమావేశాలు నిర్వహించేటప్పుడు వ్యక్తిగత విషయాలను చర్చించాలన్నారు. అలాగే బాల్య వివాహాలను నిరోధించాలని, లైంగిక దాడి బాధితులకు ప్రభుత్వం కల్పించే సదుపాయాలను తెలియజేయాలన్నారు. సైబర్ ట్రాఫికింగ్ అనేది చాలా వేగంగా వ్యాప్తి చెందుతున్న ఒక నేరపూరిత చర్య అని, మొబైల్ అనేది నిత్య జీవితంలో భాగం అయిందన్నారు. సెల్ వాడడం ద్వారా వచ్చే లాభనష్టాలను వివరించాలన్నారు. సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న నిజమైన వార్తలను వివరించి, దాని నుంచి బయటపడేలా మోటివేషన్ చేయాలన్నారు. జిల్లా బాలికల అభివృద్ధి అధికారి గౌసియా బేగం మాట్లాడుతూ పిల్లలు ఏదైనా ప్రమాదం ఉందని గమనిస్తే వెంటనే 1098, 100, 181, 1930 లాంటి టోల్ ఫ్రీ నంబర్లను ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజ్వల సంస్థ ప్రతినిధి అంథోని రెడ్డి, ఏఎంవో శ్రీనివాస్, స్టేట్ కోఆర్డినేటర్ సురేష్ కుమార్, కోఆర్డినేటర్ రాము, జనగామ జిల్లా నుంచి కేజీబీవీ, మోడల్ స్కూల్, సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ నుంచి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అభివృద్ధిపై అడిషనల్ కలెక్టర్ ఆరా..

**జనగామ, మన చౌరాస్తా :** అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ శుక్రవారం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుతో కలిసి టౌన్ ప్లానింగ్, ఎల్ఆర్ఎస్, రెవెన్యూ, శానిటేషన్, ఇంజనీరింగ్ పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్డింగ్ అనుమతులు వేగవంతంగా జారీ చేయాలని, నిర్మించిన ఇండ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వాలన్నారు. సక్రమంగా విధులకు హాజరు కాని శానిటేషన్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు మున్సిపల్ అభివృద్ధి పనులను వేగవంతం చేసిన ివేదికలనుఅందజేయాలన్నారు.అదే విధంగా రెవిన్యూ శాఖ అధికారులు మ్యుటేషన్లు పరిశీలించి నివేదిక సమర్పించాలన్నారు. సమావేశంలో ఇంజనీరింగ్ డీఈ రాజ్ కుమార్, టౌన్ ప్లానింగ్ అధికారిణి ప్రశాంతి, శానిటరి ఇన్‌స్పెక్టర్ గోపయ్య, బాబు, శ్రీనివాస్ స్వామి పాల్గొన్నారు.





# వృద్ధాశ్రమంలో అన్నదానం

**జనగామ, మన చౌరాస్తా :** బొక్కల బాలస్వామి 17వ వర్ధంతి సందర్భంగా భార్య అన్నపూర్ణ కొడుకు ప్రణయ్ కుమార్, కూతుర్లు ప్రసన్న, పావని జనగామ పట్టణం లోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో 25 కేజీ బియ్యం బ్యాగ్, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ మ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగా భీమ్ రాజు మాట్లాడుతూ బొక్కల బాలస్వామి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతోషకరం అన్నారు. ప్రజలందరూ సందర్భం ఏదైనాగాని నిలువ నీడలేని నిరాశ్రయులు, అనాథలు, అభాగ్యులు, ఆకలితో అలమటించే వారికి ఒక పూట ఆకలి తీర్చి జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి నల్ల వినోద్ కుమార్ పాల్గొన్నారు.



# ఎన్‌హెచ్ఎం ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

**మంచిర్యాల, మన చౌరాస్తా :** జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రెండు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని శుక్రవారం ఏఐటీయూసీ ట్రేడ్ యూనియన్ జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శి దేవనబోయిన బాపు యాదవ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఎన్‌హెచ్ఎం ఉద్యోగులకు ప్రతినెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలని ,7 నెలల పీఆర్సీ ఏరియర్స్ ఇవ్వాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 120 రోజుల సెలవులు మంజూరు చేయాలని, ఉద్యోగి వీధి నిర్వహణ మరణిస్తే వారి ఇంట్లో ఒక్కరికి ఆరు నెలలకు కారణంగా చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పందిస్తూ సాధ్యమైనంత త్వరగా ఉద్యోగులకు వేతనాలు ఎందుకు ఆలస్యం అయ్యాయో తెలుసుకొని ఇప్పించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

**జనగామ, మన చౌరాస్తా :** కార్మిక ఉద్యమ నేత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు సీఎంఎం నాయకుడు కామ్రేడ్ ఆకుల పెంటయ్య 13 వర్ధంతి సభ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రేన్ మార్కెట్ వద్ద నిర్వహించారు. ఈ సభకు జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పెంటయ్య కుమారుడు మాజీ కౌన్సిలర్ ఆకుల వేణుగోపాలరావు, హమాలీ యూనియన్ అధ్యక్షుడు గుండెల్లి రాజు తదితరులు పెంటయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు జనగామ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ముఖ్యులు జనగామ సీఐటీయూ షాప్ సైన్ గ్రెన్ మార్కెట్ హమాలి యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కార్మికోద్యమ నేత, జనగామ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అమరజీవి కామ్రేడ్ ఆకుల పెంటయ్య అన్నారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజాస్వామిక విధానాలను వ్యతిరేకిస్తూ భారత రాజ్యాంగాన్ని కాపాడాలని కార్మిక హక్కులను కాపాడాలని డిమాండ్ చేస్తూ జూలై 9న భారత కార్మిక వర్గం సమ్మెకు పిలుపునిచ్చినట్టు తెలిపారు. జనగామ జిల్లాలో కూడా కార్మిక వర్గం, రైతులు కూలీలు, శ్రామిక ప్రజలందరూ కూడా ఈ సమ్మెలో పెంటయ్య స్ఫూర్తితో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ 11 సంవత్సరాల పాలనలో పేదరికం నిరుద్యోగం పెరిగిందని అన్నారు. ముఖ్యంగా రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో కార్మిక హక్కులు కాపాడడంలో విఫలమైందన్నారు. నిత్యావసర ధరలు పెంచి ప్రజాస్వామ్యాన్ని హరించి వేస్తూ పాలన చేస్తున్నారని,



ఈ పాలనకు వ్యతిరేకంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సీనియర్ నాయకులు ఎండి దస్తగీర్, జిల్లా కమిటీ సభ్యులు చందు నాయక్, ఎండి అజారుద్దీన్, సీనియర్ నాయకులు రమావత్ మీర్య నాయక్, బాల్నె వెంకట మల్లయ్య, కళ్యాణం లింగం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగొని సుమ, కచ్చ గళ్ళ వెంకటేష్, ఎండి మైబెల్లి, మాదాసు సుధాకర్, వరలక్ష్మి, రజిత, పద్మ, రేణుక, గంగరబోయిన మల్లేష్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.




జనగామ మున్సిపాలిటీలో అధికారులు, సిబ్బంది పనితీరు ఇష్టారాజ్యాంగా తయారైంది. వారు కార్యాలయానికి ఎప్పుడు వస్తున్నారో.. ఎప్పుడు పోతున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. శుక్రవారం 12 గంటలు దాటినా మున్సిపాలిటీ చాలా శాఖల్లో అధికారులు హాజరు కాలేదు. దీంతో వివిధ పనులపై వచ్చిన జనం కార్యాలయం ముందు పడిగాలు కాసి తిరిగి వెళ్లిపోయారు.


- మన చౌరాస్తా, జనగామ

# 12 అయినా పత్తాలేరు..!

## జనగామ మున్సిపాలిటీ అధికారుల తీరిది






అకౌంట్స్ సెక్షన్



మున్సిపల్ కార్యాలయంలో తెరుచుకోని సీ సెక్షన్






# కుల వ్యవస్థపై పోరాటం చేయాలి

## రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్

**జనగామ, మన చౌరాస్తా :** సమాజంలో పేదల ఐక్యతకు వ్యతిరేకంగా కులవ్యవస్థ తీవ్ర రూపం దాల్చిందని, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు. శుక్రవారం జరిగిన కేవీపీఎస్ శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడుతూ నిచ్చెన మెట్ల వ్యవస్థ ద్వారా కింది కులాలను పైకులాలను అత్యంత హీనమైన స్థితిలో చూస్తున్నారని, కుల వ్యవస్థ వలన సమాజ అభివృద్ధికి ఆటంకంగా మారిందని అన్నారు. మనుషులను మనుషులుగా చూసి పరిస్థితులు లేవన్నారు. దళితులు సామాజిక ఆర్థిక సమానత్వం కోసం అంటరానితనం పోవాలని, ఆత్మగౌరవంగా జీవించాలని, కుల నిర్మూలన ప్రధాన లక్ష్యంతో సంఘం ఏర్పడిందని అన్నారు. దళితులు ఎదుర్కొంటున్న 56 రకాల వృక్షారూపాలను గుర్తించి వాటిపై అనేక సామాజిక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించామని తెలిపారు. దళితులపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలు, వివక్ష రూపాలను అరికట్టడానికి ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేక కమిషన్ ఉండాలని పోరాటాల నిర్వహించింది కేవీపీఎస్ అన్నారు. ఇటీవల కాలంలో దళితుల మైనారిటీల అభ్యుదయ శక్తులపై దాడులు దౌర్జన్యాలు హత్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సమైక్యతకు వేగాతం కలిగిస్తున్న మతోన్మాదాన్ని అనువాదాన్ని నిర్మూలించాలని తెలిపారు. శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్‌గా తుటి దేవదానం వ్యవహరించగా ప్రధాన కార్యదర్శి బొట్ల శేఖర్, ఉపాధ్యక్షులు మబ్బు ఉప్పలయ్య, పల్లెర్ల లలిత, సహాయ కార్యదర్శి గడ్డం యాదగిరి, పట్టణ కార్యదర్శి బొట్ల శ్రావణ్ కుమార్, మండలకార్యదర్శి గంధమాల మనోహర్, హతియా సుల్తాన, గోగుల లక్ష్మి, లక్క మంజుల, మేడ శోభ, మబ్బు భాగ్య, కానుగంటి విజయ, తుపారపు లావణ్య, శిరిగిరి కిష్టయ్య, మేడ శోభ, ఎల్ల క్రాంతి, కాకర్ల పద్మ, కొమ్ము శిరీష, పికిలి భాగ్య, చింత యాదగిరి, నాగిళ్ల పెంటయ్య, సిరిగిరి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

